

19 సూర్య www.suryaa.com నేటి దినపత్రిక

వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,5 ఫిబ్రవరి 2026

8 పేజీలు


# మరో మూడు నెలలుకు ఓకే



- క్రమబద్ధీకరణకు గడువు పెంపు
- ఇప్పటికే జిల్లాలో భారీగా దరఖాస్తులు
- ఈడాకు చేరిన రూ.21కోట్ల రుసుము
- అనుమతులు ఇవ్వండి అంటూ ఒత్తిళ్ళు

**ఏలూరు,సూర్యప్రతినిధి :** అక్రమ లేవుట్లలో స్థలాలు, ప్లాట్స్ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం మరో మూడు నెలలు గడువిచ్చింది.గత ప్రభుత్వ హయాంలో పట్టణ, రూరల్ పరిధిలో పెద్ద ఎత్తున లేఔట్స్ వేశారు. అంతే తప్ప ముందస్తు అనుమతులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వీటి క్రమ బద్ధీ కరణకు అవకాసం కలిపించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఎవరు అంతట వారిగా అధికార పక్షం అండదండలతో లేఅవుట్లు వేయటం, అపార్ట్మెంట్లు నిర్మించడం లో పోటీ పడ్డారు. వచ్చిన చిక్కల్లా ఆ తర్వాత మీ కట్టడానికి స్థలానికి తగినన్ని అనుమతులు లేవంటూ కార్పొరేషన్,మున్సిపాలిటీ, పంచాయతీ నుంచి అభ్యంతరాలు. ఇక అప్పటినుంచి తమ లేఅవుట్లకు అపార్ట్మెంట్ లకు ఇతర నిర్మాణాలకు అనుమతులు కావాలంటూ కాళ్లు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరగడం ఆరంభించారు గత వైసిపి హయాంలో కూడా లేఅవుట్ల క్రమబద్ధరించినప్పుడు పెద్దఎత్తున దరఖాస్తులు అందాయి.వీటిలో కొన్నిటిని మాత్రమే అప్పట్లో అనుమతులు లభించాయి. దీనికిగాను పెద్ద మొత్తంలో యజమానులు అపరాధరు సుము చెల్లించుకోవాల్సి వచ్చింది. కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి లేఅవుట్ల వీలుగా ఇప్పటికే రెండుసార్లు ఆదేశించారు ఈ మధ్యనే దీనికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఈనెల 24 గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. ఈ లెక్కన ఒక ఏలూరు జిల్లాలోని పెద్ద ఎత్తున పెద్ద ఎత్తున దరఖాస్తు చేశారు.

- తరువాయి 2లో..

## ఎస్సీ,ఎస్టీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం

- జరిగేలా చర్యలు - దర్యాప్తు వేగవంతం చేసి, ఛార్జ్ షీట్ దాఖలు చేయాలి

- ఎమ్మెల్యే బడేటితో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లో బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా ఎస్సీ,ఎస్టీ లపై దాడుల నిరోధక విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లాలో కేసుల పరిష్కారంపై ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), కమిటీ సభ్యులు నల్లమల్లి శంకర్,తాళ్లూరి రాణి,కుంటం రాంబాబు,సాయం ముక్కయ్యలతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 2025 జనవరి నుండి 2026, జనవరి, 31 వతేదీ వరకు మొత్తం 59 కేసులు నమోదయ్యాయని, వీటిలో 37 కేసులకు

- తరువాయి 2లో..

## మంత్రి నారా లోకేష్‌తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భేటీ



**ఏలూరు/ఢిల్లీ,మేజర్‌న్యూస్ :** ఢిల్లీ పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ టీడీపీఎంపీలతో సమావేశయ్యారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా పలువురు ఎంపీలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు,రాష్ట్ర ప్రాజెక్టులకు సంబంధించి

- తరువాయి 2లో..

## వృద్ధ మహిళ దారుణ హత్య కేసులో నిందితుడికి జీవితకాల జైలు శిక్ష

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 68 ఏళ్ల వృద్ధ మహిళపై జరిగిన క్రూరమైన హత్య,దోపిడి కేసులో నిందితుడికి జీవిత కారాగార శిక్ష విధించిన 2వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు. బుధవారం అదనపు జిల్లా ,సెషన్స్ కోర్టు ఏలూరు-1 టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్.53/2025) బి.ఎన్.ఎస్ సెక్షన్లు 332(ఎ), 103, 305(ఎ),238 కేసులో న్యాయ మూర్తి యు.ఇందిరా ప్రియ దర్శినిపై

- తరువాయి 2లో..

## ఎంపీపీగా తెల్లం రామణ ఎన్నిక



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** బుట్టాయిగూడెం మండల పరిషత్ అధ్యక్షులుగా తెల్లంరమణ ఎన్నికయ్యారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ పదవికి బుధవారం ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అధికారి జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ ఆధ్వర్యంలో ఎన్నికనిర్వహించారు. ఈఎన్నికకు మండలం లోని 12మంది ఎంపీటీసీలు హాజరయ్యారు. ఎంపీటీసీ 2గాఉన్న తెల్లంరమణను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.ఎన్నికల అబ్జర్వర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ పర్యవేక్షించారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన కారం శాంతిపై నవంబర్ 26 తేదీన అవిశ్వాస తీర్మానం పెట్టిన విషయం పాఠకులకు విధేయతమే.

## క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చు : జిల్లా కలెక్టర్





**భీమవరం,మేజర్‌న్యూస్ :** క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఇది దేశవ్యాప్తంగా అత్యంత వేగంగా పెరుగుతున్న జబ్బుగా మారిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన ర్యాలీకి జండా ఊపి ప్రారంభించారు.ఈర్యాలీ అంబేద్కర్ విగ్రహంవద్దనుండి తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యన్సిడి 4.0 క్యాన్సర్ స్క్రీనింగ్‌లో ఇప్పటి వరకు

- తరువాయి 2లో..

## కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మతో మంత్రి నారా లోకేష్ భేటీ





**న్యూఢిల్లీ,మేజర్‌న్యూస్ :** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి,పారిశ్రామిక ప్రగతికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురునేతలుసుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన 'రేర్ ఎర్త్ కారిడార్' ఆంధ్రప్రదేశ్ఆర్థిక ముఖ చిత్రాన్ని మార్చబోతోందని పేర్కొన్నారు. ఈ కారిడార్ ద్వారా ఏపీని హై-టెక్ తయారీ కేంద్రంగాతీర్చిదిద్ది, 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యసాధనలో రాష్ట్రాన్ని భాగస్వామిని చేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.రాష్ట్రంలో

- తరువాయి 2లో..

# 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి



ఏలూరు,మేజర్ న్యూస్: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని ఏ.పి.,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె విజయవంతం కోరుతూ నగరంలో కరపత్రాలు విడుదల చేసి, సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సందర్భంగా భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బడా పారిశ్రామికవేత్తలకు, కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని విమర్శించారు. నూతనంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో నగర సమితి సభ్యులు దొడ్డిగర్ల నాగబాబు,కాకాని సుబ్బారావు, పేదారి వంశీ, గోవాడ మల్లేశ్వరరావు, పొద్దుటూరు సురేష్,ప్రసాద్ మాడుగుల జగదీష్,బంగారు అక్కమ్మ, రాగోలు దేవి, బంగారు భవాని,తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

**ఏలూరు,మేజర్ న్యూస్:** అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. మాదేపల్లి లోని అక్షరాస్యత కేంద్రంలో అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా వయోజనులకు చేపట్టిన అక్షరాస్యత బోధనను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని 97 వేల 200 మందికి అక్షరాస్యత, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత అందించడం లక్ష్యంగా నిర్ణయించామని,ఇందుకు సంబంధించి అభ్యాస కులు వివరాలు యాప్‌లో సంబంధిత సచివాలయ సిబ్బంది నమోదు చేయాలన్నారు.గ్రామ,వార్డ్ సచివాలయ సిబ్బంది, డిఆర్డిఏ, డ్వామా సిబ్బంది అక్షర ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. వయోజనులకు పాఠాలు చెప్పి,చదివించి, పరీక్షలు వ్రాయించి,పాస్ చేయించాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వయోజన విద్య డిడి జి.సి.హెచ్.ప్రభాకర్, తహశీల్దారు జి.విజయ



కుమార్, ఇంచార్జి యంపిడివో డి.శ్రీనివాస రావు, వాలంటీర్ టీచర్లు పుట్టి విద్య, బంధుల భవాని, గుడిపూడి కావ్య, కూర్మ వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళ దారుణ హత్య కేసులో నిందితుడికి జీవితకాల జైలు శిక్ష

**మొదటిపేజి తరువాయి**

కేసులో ముద్దాయి 25 సంవత్సరాల వయసు గల చినపతి దుర్గా ప్రసాద్ సత్యనారాయణ పేట,ఏలూరు అను అతనిపై నేరం రుజువైన నేపద్యం లో జీవిత కారాగార శిక్ష బి.ఎన్.ఎస్ సెక్షన్ 103 కింద హత్యకు. 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ.5వేల జరిమానా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి దోపిడి చేసినందుకు.3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఆధారాలు అదృశ్యం చేసినందుకు శిక్ష విధించారు.

– నేర సమాచారం – గత ఏడాది మార్చి 27వ తేది అర్ధరాత్రి, నిందితుడు దోపిడి ఉద్దేశ్యంతో బాధితురాలి చనపతి రమణమ్మ (68),ఏలూరులోని వెన్నవల్లివారి పేటలో ఒంటరిగా నివసిస్తున్న వితంతువు. ఇంటి లోకి చొర బడ్డాడు.ఆమె చేతులు-కాళ్ళు గుడ్డతో కట్టి,పసుపు రంగు నైలాన్ తాడుతో గొంతు నులిమి,ఆపై ఆమె శరీరాన్ని నిప్పు పెట్టి ఆధారాలు లేకుండా హత్య చేసి ఆమె వంటి పై ఉన్న బంగారు ఆభరణాలు గొలుసులు, చెవి పోగులు, ఉంగరాలు,సుమారు 25వేల నగదు దోచుకుని పరారయ్యాడు.ఈ విషయంపై పిర్యాదు అందుకున్న ఏలూరు-1 టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ జి.సత్య నారాయణ క్రైమ్ నెంబర్. 53/2025) బి.ఎన్.ఎస్ సెక్షన్లు 332(ఎ), 103,305(ఎ) 238 కేసు నమోదు చేసి ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ త్వరితగతిన విచారణ, నిందితుడిని 2025 మార్చి 30న అరెస్టు చేసి అతను దోచుకున్న బంగారం, నిందితుడి రక్తం తడిచిన బట్టలు సహా ముఖ్యమైన ఆధారాలు స్వాధీనం చేసుకొని,ముద్దాయి పై కోర్టు లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసినారు.ఈ కేసులో న్యాయ స్థానములో వాదో పవాదాలను వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చింతమనేని రమేష్ ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ కోర్టు మానిటరింగ్ సెల్, ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బా రావు నేతృత్వంలో కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యులు సాక్షులను సకాలంలో హాజరు పరచడం, సజావుగా కోర్టు విచారణకు సాక్షులను హాజరుపర్చిన హెడ్ 1042 వై ఎన్ మూర్తి, కోర్టు మానిటరింగ్ రూరల్ రుక్మద రావు,హెడ్ కానిస్టేబుల్ 394 ఎం.నాగేశ్వర రావు హెడ్ కానిస్టేబుల్ 1838 ఎం.శ్రీనివా సరావు, హెడ్ కానిస్టేబుల్ 1897 డి.మల్లిఖార్జున రావు లను జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ నిందితుడికి కఠినమైన శిక్ష సాధించడంలో తమ శ్రద్ధతో నిలిచి విచారణ , ప్రాసిక్యూషన్ బృందం సిబ్బందిని అభినందించారు.

# మరో మూడు నెలలుకు ఓకే

**మొదటిపేజి తరువాయి**

**ఏలూరులోనే అత్యధికం -**ఇప్పటిదాకా ఉన్న అధికార సమాచారం ప్రకారం ఏలూరు కార్పొరేషన్‌లో అత్యధికముగా క్రమబద్ధీకరణకు వీలుగా దరఖాస్తులు అందాయి. సుమారు 595 దరఖాస్తులు అందగా వీటిలో 101 దరఖాస్తులకు ఆమోదముద్రవేసి ఐదు కోట్ల 28 లక్షల రూపాయలు రుసుము వసూలు చేశారు. అలాగే నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో సుమారు 1084 క్రమబద్ధీకరణకు దరఖాస్తులు అందగా వీటిలో కేవలం 67 దరఖాస్తులు మాత్రమే అనుమతించారు. దీనికిగాను మూడు మూడు కోట్ల 50 లక్షల రుసుముగా వసూలు చేసారు. జంగారెడ్డిగూడెం నగర పంచాయతీ పరిధిలో 235దరఖాస్తులు అందగా,50 దరఖాస్తులను అనుమతించి 69 లక్షలు వసూలు చేశారు. చింతలపూడిలో కేవలం 60 దరఖాస్తుల రాగా వీట్లో పదింటిని మాత్రమే ఓకే చేశారు వాస్తవానికి ఏలూరు కార్పొరేషన్ పరిధిలోని నూజివీడు జంగారెడ్డిగూడెం పరిధిలో గడిచిన ఆరేళ్లలో ఎడాపెడా లేఅవుట్లు వెలిసాయి.అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా అపార్ట్మెంట్ దగ్గర నుంచి సొంత ఇంటి నిర్మాణాలు సాగాయి. ప్రభుత్వం ఎలాగూ సంబంధిత క్రమబద్ధీకరణకు అవకాశం ఇస్తుంది కాబట్టి అప్పుడు చూసుకుందాంలే అనే రీతిలోనే నిర్మాణాలు ఏకపక్షంగా చేస్తున్నారు.

**– ఈడాకు...వెలుగొచ్చింది -**ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ (ఇడా)పరిధిలో కూడా పెద్దఎత్తున దరఖాస్తు లు అందాయి. తొలిసారిగాకూటమి ప్రభుత్వ హయాంలో రెండు వేలకు పైగా అందగా, గత ప్రభుత్వ హయాంలో ఇంకో రెండు వేల దరఖాస్తు లు పరిశీలన కు వచ్చాయి. మొత్తం మీద ఇప్పటి వరకు 4వేల 700 పైగా ఇడా కు దరఖాస్తులు అందినట్టు అయ్యింది. అలాగే ఇడాకు 21కోట్ల ఆదాయం కూడా లభించింది. ఇదిలా ఉండగా దరఖాస్తులు అనుమతి కోసం పెద్ద ఎత్తున ఒత్తిళ్ళు జిల్లాలో అధికారులపై పెరిగాయి. కొన్ని చోట్ల చోట, మోటాలు కూడా కలుగ చేసుకుంటున్నారు. అయితే ఈ సారి క్రమబద్ధీకరణకు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడం తో అధికారులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీనితో అన్నీ గమనించి క్రమబద్ధీకరణ గడువు మరో మూడు నెలలు పొడిగించింది.

## ఎస్సీ,ఎస్టీ కేసులలో బాధితులకు సత్వర న్యాయం

**మొదటిపేజి తరువాయి**

సంబంధించి విచారణ దశలో ఉన్నాయన్నారు. వీరిలో 56 మంది బాధితులకు ఎఫ్ఐ ఆర్ స్థాయిలో 63. 25 లక్షల రూపాయలు,చార్జ్ షీట్ దశలో 31 మందికి 68.50 లక్షల రూపాయలు పరిహారం అందించడం జరిగిందన్నారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో భాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల ధర్యాప్తు త్వరితగతిన పూర్తిచేసి నిర్ధేశించిన సమయంలోపు చార్జిషీటు ధాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. తప్పనిసరిగా ఒకసారి జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్దేశించిన సమయానికి నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకున్న లబ్ధిదారులు రుణాలను చెల్లిస్తే వారికి వడ్డీ రాయితీ లభిస్తుందని, ఈ అవకాశం ఏప్రిల్, 30వ తేదీ వరకు ఉందన్నారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్, తెగల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నద న్నారు.వారి సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులు సత్వర పరిష్కారానికి, బాధితులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న,అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు,ఐటిడిఏ పీఓ రాములు నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ జెడి విశ్వమోహన్ రెడ్డి, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ముక్కంటి,సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్,డిఎస్పీలు శ్రావణ్ కుమార్, వెంకటేశ్వర రావు, ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భేటీ

**మొదటిపేజి తరువాయి**

కేంద్రమంత్రులను కలిసి చర్చించాల్సిన అంశాలు, రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులు, నిధుల గురించి చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా నారా లోకేష్‌తో ప్రత్యేకంగా సమావేశమైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భద్రాచలం – కొవ్వూరు రైల్వే లైన్, నేవీ డిపో సహా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన పలు పెండింగ్ ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు ఎంపీ కార్యాలయం తెలియచేసింది.

## క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**మొదటిపేజి తరువాయి**

6,90,561 మందికి పరీక్షలు నిర్వహించగా,13,450 మంది ఓరల్ క్యాన్సర్ సస్పెక్ట్స్‌ని గుర్తించామని, 8,134 మందికి బ్రెస్ట్ క్యాన్సర్ సస్పెక్ట్స్ గుర్తించామని, 10,018 సరివికల్ క్యాన్సర్ సస్పెక్ట్స్‌ని గుర్తించామని తెలిపారు. క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున ప్రచారకార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

రోగిలో క్యాన్సర్ వ్యాధిని ముందుగానే కనుగొన్నట్లయితే సకాలంలో చికిత్స చేసి వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. ప్రజలు అప్రమత్తతతో ఉండాలని,40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు తరచూ క్యాన్సర్ నిర్ధారీత పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.గీతబాయి, యన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.ఎం.ఆర్ .కిషోర్, డి.ఎం.ఓ డా.క్రాంతి, ఎ.ఓ డా.భావన, జిల్లా ఎపిడెమోలోజిస్ట్ జి.సుభాష్ , డెమో సెక్షన్ సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మతో మంత్రి నారా లోకేష్ భేటీ

**మొదటిపేజి తరువాయి**

పారిశ్రామికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి లోకేష్‌కు హామీ ఇచ్చారు. **డిప్యూటీ స్పీకర్ రఘురామకు ఆత్మీయ ఆతిథ్యం -**అనంతరం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణంరాజుకు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ తన నివాసంలో ఆత్మీయ ఆతిథ్యం ఇచ్చారు.

# ఎన్‌ఆర్‌ఐ క్యాంపస్‌లో డిఫెన్స్ సైన్స్ కాన్‌క్లేవ్



**– రక్షణ శాస్త్రవేత్తల మహాసభకు వేదిక**

**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి గోపాలపురంలోని ఎన్ఆర్ఐ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ లో డిఫెన్స్ సైన్స్ కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నట్లు బుధవారం చైర్మన్ డా.ఆర్.వెంకట్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు హైదరాబాద్‌కు చెందిన ఏఎస్టీసీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.డీఆర్‌డీఓ మాజీ చైర్మన్, నీతిఆయోగ్ సభ్యులు డా.విజయ్ కుమార్ సరస్వత్ ముఖ్య అతిథిగా హాజరై, 2026 ఫిబ్రవరి 6న ఉదయం 9:30 గంటలకు కాన్‌క్లేవ్‌ను ప్రారంభించను న్నారని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా.సి. నాగ భాస్కర్ మాట్లాడుతూ మొదటి రోజు ఫిబ్రవరి 5న యంగ్ సైంటిస్ట్ కాన్‌క్లేవ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఐజీసీఏఆర్ మాజీ డైరెక్టర్ డా. బి. వెంకట్రామన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులు ఓరల్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శిస్తారు.
ఎఏస్టీసీ కార్యదర్శి సి.ఎల్. నరసింహ రావు మాట్లాడుతూ డా. సూరి భగవంతం వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం విశేషమన్నారు. యువతలో రక్షణ రంగ పరిశోధనపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యమన్నారు.కళాశాల సీఈఓ ఎం. సాయి తేజ్ మాట్లాడుతూ యంగ్ సైంటిస్ట్ కాన్‌క్లేవ్‌లో ప్రధాన ఆకర్షణగా రాకెట్ లాంచింగ్ కార్యక్రమం నిర్వహించను న్నారని అన్నారు.

## చెస్ పోటీలలో క్రీడాకారులు పాల్గొనాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఈ నెల 8వ తేదీ ఆదివారం జరగనున్న ఏపి స్టేట్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌కు సంబంధించిన గోడ పత్రికను బుధవారం టోర్నమెంట్ డైరెక్టర్ కన్నా సూర్య నాగేశ్వర రావు,స్కూల్ చైర్ పర్సన్ పెన్మెత్స వెంకట వరలక్ష్మి,వైస్ చైర్మన్ పెన్మెత్స సీతారామరాజు,పిఇటి మానస ఆవిష్కరించారు. టోర్నమెంట్ డైరెక్టర్ కన్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో అత్యున్నత సాధించిన వివిధ కేటగిరీలలో 40 మంది నంద్యాలలో జరగబోయే ఇంటర్నేషనల్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ లో ఎంపికైన వారు ఉచిత ప్రవేశం పొందుతారని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు టోర్నమెంట్ ఫీజు నందు 50 శాతం తగ్గింపు ఇస్తున్నామన్నారు. స్కూల్ చైర్ పర్సన్ పివి వరలక్ష్మి మాట్లాడుతూ ఇటువంటి టోర్నమెంట్ లు జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో అరుదుగా జరుగుతాయని తెలిపారు.

## ఏపీ ఎన్జీవోల క్యాలెండర్ ఆవిష్కరణ



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో ఏపీ ఎన్జీవోజిల్లాక్యాలెండర్ జంగారెడ్డి గూడెం తాలూకా పోస్టర్లను బుధవారం ఎంపీడీవో కే ఆర్ఎస్ కృష్ణ ప్రసాద్,డిఎల్‌డిఓ ఎం.రాజు,ఏవో చుక్క గోపాలకృష్ణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు నరేష్, కార్యదర్శి హనుమాన్ ,అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జె.హుస్సేన్ వేణుగోపాల చారి,సుధారాణి,ఎంపీడీవో సిబ్బంది,కమ్మరి, యల్ ట్యాక్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి ఫైరింగ్‌లో శిక్షణ



**కామవరపుకోట, మేజర్‌న్యూస్ :** మండలంలోని తడికలపూడి పోలీస్ ఫైరింగ్ కేంద్రం వద్ద బుధవారం పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల పునఃశ్చరణ కార్యక్రమంలో సిబ్బందికి వివిధ రకాల ఆయుధాల వినియోగం, విధుల నిర్వహణ గురించి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని ఏఆర్ అదనపు ఎస్పీ జీ.ముని రాజా తెలిపారు. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అంగులూరి సర్వేశ్వరరావు అధ్యక్షతన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం జరిగింది. కార్యక్రమంలో ఎంఈవోలో ధరావత్ సుబ్బారావు, సీహెచ్. ప్రశాంత్ కుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలమటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బాలిన నాగరాజు, మానవత సేవ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కరుటూరి గంగాధర్ ప్రసాద్, మెరుగు సుందరరావు పాల్గొన్నారు.పలువురు మాట్లాడుతూ తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు.
పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు.రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాఠశాల స్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు పీడీ బీ శ్రీనివాసరావు స్వేచ్ఛ పురస్కార అవార్డు అందజేశారు.

## క్యాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ క్యాన్సర్ నియంత్రణ సమైక్య ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తారీఖున క్యాన్సర్ దినోత్సవంగా ప్రకటించింది.
ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం రెండు కోట్ల పది లక్షల మంది క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని, ఎంతటి భయంకరమైన వ్యాధి పట్ల ప్రజలలో కొన్ని అపోహలు ఉన్నాయని. క్యాన్సర్ ఏ వయసు వారికైనా రావచ్చని. కానీ అన్ని రకాల క్యాన్సర్లకు చికిత్స అందుబాటులో ఉందని. 40 శాతం మంది ప్రజలు తిరిగి ఆరోగ్యంగా జీవిస్తున్నారని విద్యార్థులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు,లీలా కుమారి విద్యార్థులు పాల్గొన్నారు,

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సహకరించాలి : మున్సిపల్ కమిషనర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాల అమలు, పారదర్శకత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి కోరారు.
బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రజల పూర్తి సమాచారం ప్రభుత్వం దగ్గర ఉండేందుకు సంబంధించిన ఈ సర్వేకు సచివాలయ సిబ్బంది వస్తారని కమిషనర్ తెలిపారు. సిబ్బందికి అవసరమైన ఆధార్, రేషన్, ఇంటి పన్ను, కుళాయి పన్ను రసీదులు, ఇతర అవసరమైన సర్టిఫికెట్లు చూపించాలని ఆయన కోరారు.

## యువతకు డి.ఎస్.పి శ్రీవేద కౌన్సిలింగ్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద డిఎస్పి డాక్టర్ జి.శ్రీవేద బుధవారం సాయంకాల సమయంలో ద్విచక్ర వాహనాలపై వెళ్లే యువతకు సున్నితంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రజల భద్రతతో ప్రయాణం చేయాలని కాలేజీకి వెళ్లే యువతీ,యువకులు డ్రైవింగ్ జాగ్రత్తగా చేయాలని డి.ఎస్.పి డాక్టర్ జి శ్రీవేద అన్నారు.జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలి. రోడ్డుపై నడుస్తూ మొబైల్ వాడకూడదని,పిల్లలు, వృద్ధులకు దారి ఇవ్వాలి మద్యం సేవించి వాహనం నడపకూడదని,మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు.అధిక వేగం (ఓవర్ స్పీడ్) వద్దు వనేవే రోడ్లలో తప్పనిసరిగా నియమాలు పాటించాలి వాహన పత్రాలు వెంట ఉండాలని రాత్రి వేళ లైట్లు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో చూడాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలను యువతతో చదివించారు. మన వల్ల ఎదుటివారికి నష్టం రాకూడదు. అందరూ సుఖంగా ఉండాలని యువత కోరుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ యాదగిరి సిబ్బందినాగరాజు, పండు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సామూహిక ఎలుకల నివారణ



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలం లోని వరి పంట సాగు చేయు అన్ని గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణ చేపట్టారు. బుధవారం రైతులు వారి పొలాలు గట్టు పై ఉన్న ఎలుక నివసించు బొరియలు గా గుర్తించి బ్రోమోడైలిన్ విషపు ఎరను 10 గ్రా. చొప్పున కాగితం పొట్లాలుగా కట్టి ఆ బొరియలు వద్ద పెట్టి సామూహికంగా ఎలుకల నిర్మూలనకు శ్రీకారం చుట్టారు.
వ్యవసాయ శాఖ, గ్రామ పంచాయతీ వారి భాగస్వామ్యంతో బ్రోమోడైయోలిన్ 0.25శాతం సీబీ మందును 2 పాళ్ళుం2 పాళ్ళు నూనె96 పాళ్ళు నూకలు కు కల్పించి 100 గ్రా.చొప్పున విషపు ఎరను తయారు చేసి మండలంలో 61 కేజీల మందును రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. రుస్తుంబాద, నవరసపురం ఉ కొప్పరు గ్రామాలలో ఏ డి ఏ పి వి ఎం ఎస్పి ప్రసాద్, ఏ ఓ జోషీల, రైతులు బందెల రవీంద్ర, ఎడ్లపల్లి చిన్ని, ఎడ్లపల్లి కాశి, ప్రజాప్రతినిధులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ త్వరగా చేపట్టాలి

**- ఏపీ రైల్వే ప్రాజెక్టులపై లోక్ సభలో ప్రశ్నించిన ఎంపీ పుట్టా మహేష్**



**ఏలూరు/ఢిల్లీ, మేజర్ న్యూస్ :** ఏపీ లోని రైల్వే ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు గతంతో పోల్చితే భారీగా పెరిగిందన్నారు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్. భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టుపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు బుధవారం లోక్ సభలో రైల్వే మంత్రి సమాధానం ఇచ్చారు. 3,796 కోట్ల అంచనా వ్యయంతో భద్రాచలం- కొవ్వూరు (119 కి.మీ) రైల్వే లైన్ ప్రాజెక్టుకు గతంలోనే అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్న కేంద్ర మంత్రి, ఇందులో భద్రాచలం- సత్తుపల్లి (56 కి.మీ) మధ్య పనులు ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన దూరానికి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల్లో 9,417 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేసామని చెప్పిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, 2019-14 మధ్య మంజూరు చేసిన (886 కోట్లు)తో పోల్చితే, ఇది పది రెట్లు ఎక్కువ అని వివరించారు. వీటిలో విజయవాడ -గుడివాడ -నరసాపురం, విజయవాడ -గుడివాడ- మచిలీపట్నం, భీమవరం- నిడదవోలు డబ్లింగ్ పనులు, గుంటూరు -తెనాలి పనులు, నంద్యాల- ఎర్రగుంట్ల కొత్త లైన్, జగ్గయ్యపేట మేళ్లచెరువు, ఓబులవారిపల్లె - కృష్ణపట్నం కొత్త రైలు మార్గం, విజయనగరం - కొత్తవలస 3వ లైన్, రాయచూర్ -గుంతకల్ డబ్లింగ్ పనులు, గుంతకల్లు- కల్లూరు డబ్లింగ్ పనులు, ఎలహంక -పెనుగొండ డబ్లింగ్ పనులు, గుత్తి - ధర్మవరం డబ్లింగ్ పనులు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు.

కోటిపల్లి- నర్సాపూర్ కొత్త లైన్, నడికుడి- శ్రీకాళహస్తి కొత్త లైన్, విజయవాడ -గూడూరు మూడో లైన్, గుంతకల్లు- గుంటూరు డబ్లింగ్, పెనుగొండ -ధర్మవరం డబ్లింగ్, గుత్తి -పెండేకల్లు డబ్లింగ్, గూడూరు - రేణిగుంట మూడో లైన్ పనులు సహా 16 పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

# 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి



**- మోదీ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలపై సమర శంఖం**
**- సిఐటియు,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాలని, ఈనెల 12న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ఏలూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం అనంతరం సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడారు. కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేందుకు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా విబి జి రామ్ జి పథకం తీసుకువచ్చారని, దీనివలన వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ పని హక్కు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జిల్లాలో అన్ని మండలాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు, సభలు నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయించింది.అన్ని పారిశ్రామిక ప్రాంతాల్లో, గ్రామాలలో విస్తృతంగా ప్రచార యాత్రలునిర్వహించాలని ఈ సమావేశం పిలుపునిచ్చింది.ఈ సమావేశంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నాయకులు సి హెచ్ సుందరయ్య,డిపిఆర్ దొర, సిఐటి యు నగర నాయకులు పంపన రవికుమార్, వైయస్ కనకారావు, ఆటో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ నాయకులు జె.గోపి,అమర్ కుమార్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జాన్ బాబు, మెడికల్ రిప్స్ యూనియన్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో పెట్టాలి






**- డిమాండ్ చేసిన వైసీపీ నేత వడ్డి రఘురామ్**
**- భారీ ర్యాలీతో వెళ్లి సిఐకి వినతిపత్రం అందజేత**

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** నెయ్యి కల్తీ అంశంపై, సిట్ చార్జ్‌షీట్‌కు విరుద్ధంగా, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వై.వి.సుబ్బా రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి ఫోటోలతో తప్పుడు అపవాదులు కలిగిన పోస్టర్లు ఏర్పాటు చేసి ప్రజల్లో శాంతిభద్రతలకు భంగంకలిగేవిధంగా వాటిని సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేస్తున్న నాయకులు కార్యకర్తలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తాడేపల్లిగూడెంలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తొలుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. అనంతరం పట్టణఇంచార్జి సిఐ బి.బి.రవి కుమార్‌కు ఫిర్యాదు అందచేశారు.ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయన్నారు,వితిరుపతి లడ్డులో కల్తీఉందనిఎవరు నిర్దారించ కుండానే విషప్రచారం చేయడమేంటన్నారు.కూటమి నేతలు శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా దాడులు చేయడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దారుణమన్నారు.

ఇష్టమొచ్చినట్లు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం ఏంటని,అసలు ప్రజాస్వామ్యం అనేదే ఉందా అని ప్రశ్నించారు.

ఆనాడు చంద్రబాబు జగన్మోహన్ రెడ్డిని ఎన్ని దారుణమైన మాటలు అన్నారు దానికి ఎప్పుడైనా వారిని క్షమించమని అడిగారా ? అని ప్రశ్నించారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిని వెంటనే గుర్తించి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎంపీ పుట్టా మహేష్‌తో టిడిపి నేత దాసరి శేషు భేటీ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ను న్యూఢిల్లీలో ఆయన నివాసంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు కలిసి తాజా రాజకీయాలపై చర్చించారు.

# వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పితాని





**పోడూరు, మేజర్ న్యూస్:** పోడూరు మండలం గుమ్మలూరు గ్రామం రావిగొప్పులో జల జీవన్ మిషన్ లో భాగంగా 61.60 లక్షలు అంచనా వ్యయం తో 40 కి.లీ. ఒహెచ్ఎస్ఆర్ఎస్ వాటర్ ట్యాంక్ 1 మెల్ట్ మైక్రో ఫిల్టర్ పాటు ప్లాట్ ఫామ్ ,850 మీ. పైపు లైన్ 30 టాప్స్ పనులకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ బుధవారంశంకుస్థాపనచేశారు.ఈ కార్యక్రమం లో వివిధ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.అదే విధంగా పోడూరు మండలం మినిమించిలి పాడు గ్రామంలో జల జీవన్ మిషన్ లో భాగంగా 26.80 లక్షలు అంచనా వ్యయం తో 40 కి.లీ. ఒ హెచ్ ఎస్ ఆర్ ఎస్ వాటర్ ట్యాంక్ రిపేరింగ్ ,0.50 మెల్ట్ మైక్రో ఫిల్టర్ పాటు ప్లాట్ ఫామ్ ,1100 మీ. పైపు లైన్లు ను ప్రారంభించిన ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగాలకు ఎంపికైన శ్రీ సూర్య పూర్వ విద్యార్థులు




**నరసాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ సూర్య జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి "శేరు తాతయ్య" తాజా గా విడుదలైన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ఫలితాలలో డిప్యూటీ తహశీల్దార్ గా, మరో విద్యార్థిని "గెద్దాడ చంద్ర కళ" ఏయస్ఓ ఉద్యోగానికి ఎంపికయ్యారు.మొగల్తూరు మండలం పేరుపాలెం ఏటి మొంది గ్రామ నివాసి.పాలకొల్లు మండలం చిట్టి వాని గురువు గ్రామానికి చెందిన " గెద్దాడ చంద్రకళ " ఏ యస్ ఓ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కళాశాల స్థాయిలో శ్రీ సూర్య విద్యా సంస్థల్లో అందించిన అత్యుత్తమ శిక్షణ తీసుకోవడంతోనే ఈ లక్ష్యం సాధించడానికి మార్గం ఏర్పడిందని, ఆ తర్వాత ప్రిపరేషన్‌కి శ్రీ సూర్య కళాశాల శిక్షణ ఎంతగానో ఉపయోగపడిందని తెలియజేశారు.

ఉద్యోగాలకు ఎంపికైన వారిని బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ సూర్య విద్యా సంస్థల చైర్మన్ ఘంటసాల సూర్యనారాయణ, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ,అకడమిక్ అడ్వైసర్ బి.రామచంద్ర రెడ్డి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఏఆర్ఎస్ కుమార్,డాక్టర్ ఫాజిల్, డాక్టర్ కె.జానకిరామ్, ఎస్.వేణు,టి.కృష్ణ గుప్తా, జె.సుబ్బారావు, యూ లక్ష్మీ కాంత్,పి.పుల్లా రావు,అధ్యాపక బృందం సిబ్బంది అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి



– 2025 వి బి గ్రామ్ జీ ని రద్దు చేయాలి

– జీప్ యాత్ర ప్రారంభించిన వ్య.కా.సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన నిధులు కేటాయించడంలో జాప్యం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం జంగారెడ్డిగూడెం ప్రజా సంఘాల కార్యాలయం నుండి ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఊపి యాత్రను ప్రారంభించినారు. ఈ యాత్ర దళ నాయకులు గా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, అధ్యక్షులు తామా ముత్యాలమ్మ జిల్లా నాయకులు ఎం.జీవరత్నం, వై. సీత, చిన్నం మాధవ దళ సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో వంద రోజులు పనులు కల్పించి పేదలకు పని హక్కు ఇవ్వాలన్నారు. చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి హామీ చట్టం ఉపాధి కల్పించిదన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త స్కీం విబి గ్రామ్ జీ నాథూరామ్ గాడ్సే పేరు వచ్చేటట్లు చట్టం చేశారని మండిపడ్డారు. కొత్త స్కీం వల్ల రాష్ట్రాల పైన 40 శాతం భారలు వేసిందన్నారు.రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రాల పైన పెనుభారం వేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉప ముఖ్య మంత్రి ఒక మాట కూడా మాట్లాడలేదన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,గ్రామీణ శాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ ఒక అడుగు ముందుకేసి వి బి గ్రామ్ జీ స్కీం వల్ల కాంట్రాక్టర్లు పనులు చేయవచ్చుని చెప్పడం అంటే గ్రామీణ పేదల ఉసురు తియ్యడమే అన్నారు.అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ యాత్ర జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, పోలవరం మండలాల్లో జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యాగంటి సీత, బాలయ్య, ఎం అశోక్, పి పోతురాజు, వై కృష్ణ, సత్యనారాయణ, ఏ వెంకటేశ్వరరావు, బి నాగరాజు, జి సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో జర్నలిస్టులకు తొలివిడతగా అక్రిడిటేషన్ల జారీకి ఆమోదం

– పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తనవంతు సహకారం



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలో దరఖాస్తు చేసుకున్న పాత్రికేయులతో అర్హులైన ప్రతీ ఒక్కరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వ జీవో నం 84 నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకనూ అర్హత ఉన్న పాత్రికేయులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికి మరియు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తదుపరి రెండవ సమావేశంలో అక్రిడిటేషన్లు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే ఆమోదం తెలిపిన అప్లికేషన్లు మంజూరు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు బి.కె. కిషోర్, కె. శంకరరావు, వి.విద్యాసాగర్, ఎం.శ్రీనివాసరావు, డి.వెంకటరమణ, ఎస్.శాంతకుమార్, ఎన్.ఈశ్వర్, కె.ఎన్.వి.శివ సాగర్,జి.రఘురామ్, ఎస్.సంజయ్ కుమార్, ఎం. పగడం కళ్యాణ్, ఐ.వి.వి. ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.అమృతం,కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ జి.సత్యనారాయణ,పోలీసు అధికారి కె. కేశవరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# నేడు ఎస్వికెపి డిగ్రీ కళాశాలలో దిక్చూచి జాబ్ మేళా



వాసవి పెనుగొండ,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్.సి.ఎస్) ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ దిక్చూచి పేరుతో ఎస్వికెపి అండ్ డాక్టర్ కె.ఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్లో జాబ్ మేళా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి.అప్పారావు తెలియజేశారు.

ఈ జాబ్ మేళాలో జెన్పాక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,టాటా ఎలక్ట్రానిక్స్, డిక్సన్ టెక్నాలజీస్, కియా ఇండియా లాంటి 16 ఉన్నతమైన కంపెనీలు వస్తున్నట్లు 1500 పైన ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్,డిగ్రీ ,పీజీ, బీటెక్, ఐటిఐ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు ఈ సదవకాశమును వినియోగించు కోవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఆయా కంపెనీల అధిపతులు, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ సి.హెచ్. శ్రీనివాసరావు పాల్గొంటున్నట్లు తెలియజేశారు.

# పని తీరు మార్చుకోండి - పన్నుల వసూళ్లలో అలసత్వం వద్దు




– పనితీరు మెరుగుపరచుకోకపోతే కఠిన చర్యలు : డిపిఓ అనూరాధ

కామవరపుకోట,మేజర్న్యూస్: పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అని ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ అన్నారు. బుధవారం మండలంలోని కామవరపుకోట, ఉప్పలపాడు,ా క.యస్ రామవరం గ్రామాల్లో ఆమె ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా కామవరపు కోటలో డోర్ టు డోర్ చెత్త సేకరణపై గ్రామస్తులను అడిగి వివరాలు సేకరించారు. అనంతరం ఉప్పలపాడులోని చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించారు.కామవరపుకోట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పన్నుల వసూళ్ళ,ప్రభుత్వం గ్రామాలలో చెత్త సేకరణపై జరుపుతున్న ఐ.వి.ఆర్.యస్ ఫోన్ కాల్స్పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో ఆలసత్వంగావ్యవహరిస్తున్న అంకాలంపాడు,రావికంపాడు, కామవరపు కోట కార్యదర్శులను పనితీరు మెరుగుపరుచుకోవాలి అని విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే సంబంధిత సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే డోర్ టు డోర్ చెత్త సేకరణపై జరిపిన ఐ.వి.ఆర్.యస్ ఫోన్ కాల్స్ లో మండలంలో వీరిశెట్టిగూడెం గ్రామ పంచాయతీ పని తీరుపై పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకలంపాడు,వీరిశెట్టిగూడెం గ్రామాలలో చెత్త సేకరణ కోసం సరిపడా రిక్షాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తర్వాత కె.యస్ రామవరం గ్రామ సచివాలయంని సందర్శించి సిబ్బంది బయోమెట్రిక్ హాజరు,రికార్డుల నిర్వహణ పరిశీలించారు.డిప్యూటీ ఎంపీడీఓ ఎం.సరళ కుమారి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 12న జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మోడీ ప్రభు త్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎన్ వీడి ప్రసాద్ లు పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం కుశలవ ఇంటర్నేషనల్ పరిశ్రమలో గేటు మీటింగ్ నిర్వహిం చారు. గేట్ మీటింగ్కు యూనియన్ కార్యదర్శి కెవికె ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం దుర్మార్గమన్నారు. 12వ తేదీ ఆగిరిపల్లి మండలంలో జరిగే సమ్మెలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్.చంటి, రామకృష్ణ,పేతురు, అయ్యప్ప, రాఘవ, నరేష్, గంగాధర్, నాగబాబు, అశోక్, సామేలుతదితరులు లు పాల్గొన్నారు.

## సాంకేతిక వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులు



కామవరపుకోట, మేజర్న్యూస్ : రైతులు సాంకేతిక వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ శాఖాధికారి షేక్ హబీబ్ భాషా తెలిపారు. బుధవారం మండలంలోని తాడిచర్ల, సాగిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హబీబ్ భాషాతో పాటు చింతలపూడి సహాయ వ్యవసాయ సంచాలకులు వై సుబ్బారావు పాల్గొన్నారు. హబీబ్ భాషా మాట్లాడుతూ పొలం పిలుస్తోందిలో రైతులకు వ్యవసాయ, అనుబంధ శాఖల నుంచి అందిస్తోన్న నూతన సాంకేతిక పద్ధతులు, ప్రభుత్వం ద్వారా అందిస్తోన్న వివిధ రకాల పథకాలు వివరిస్తున్నామన్నారు.తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారథి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వివిధ పథకాలు సేవలు ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పొందాలని, అధికారుల సలహాలు సూచనలు తెలుసుకొని వ్యవసాయంలో మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి ముత్యాల రావు, ఉద్యానవ అధికారి రత్నమాల, వ్యవసాయ సహాయకులు, ప్రకృతి సేద్య సిబ్బంది, పశుసంవర్ధక శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సమయానికి విధులకు హాజరు కావాలి : ఎంఈఓ శ్రీనివాస్



చాట్రాయి,మేజర్ న్యూస్ : మండలంలోని ఉపాధ్యా యులంతా సమయానికి విధులకు హాజరుకావాలని మండల విద్యాశాఖ అధికారి వన్ మాసగిరి శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండలంలోని పోలవరం, పోతనపల్లి, గంటిపాడు మండల పరిషత్ పాఠశా లలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించారు. సమయానికి విధులకు హాజరుకాని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అన్ని పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేసి వచ్చే విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య పెంచాలని,ప్రభుత్వ పాఠశాలలలో అందించే అన్ని సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియచేసి ప్రభుత్వ బడులను కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య,విప్లవ కుమార్,డి.నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు తయారిలో వైసిపి మహాపరాధం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** వైసీపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పవిత్ర తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో అసలు నెయ్యే వినియోగించకుండా 68 లక్షల కేజీల కల్తీ కెమికల్ రసాయనాలు కలిగిన నెయ్యి 20 కోట్ల లడ్డూ తయారీలో వినియోగించారు సిట్ నివేదికలో ఇచ్చిన అంశాలే దానికి నిదర్శనం అని పెనుమంట్ర మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కోయ వెంకట కార్తీక్ ప్రింట్ మీడియాతో మాట్లాడుతూ తెలియచేశారు, కోట్లాది శ్రీవారి భక్తుల విశ్వాసాలను మంట కలిపి, వారి ఆరోగ్యాన్ని గాలికొదిలేసి దాదాపు రూ.250 కోట్లు దోచేసిన వైయస్సార్సీపి పార్టీ నాయకులు,గత టీటీడీ పాలక మండలి సభ్యులు అని అన్నారు, తిరుమల పవిత్రతను కాపాడండి అంటూ గళమెత్తి ప్రాయచిత్త దీక్ష చేసిన జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శలు చేస్తూ, రాష్ట్రానికి నాలుగు సార్లు సీఎం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని అసభ్య పదజాలంతో బూతులు మాట్లాడిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు వ్యాఖ్యలును ఖండించారు,శ్రీవారి లడ్డు విషయంలో సిట్ నివేదికలో ఇచ్చిన అంశాలను కప్పి పుచ్చడానికి విష ప్రచారం చేస్తూ ప్రజలను ఏమార్చి తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి వస్త్రాలు పంపిణీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జాతర సందర్భంగా స్వర్గీయ దువ్వూరి వెంకట్రావు ,వారి సతీమణి మహాలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు 10వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కో ఇన్చార్జ్ దువ్వూరి కృష్ణమూర్తి,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి ) ఆధ్వర్యంలో స్థానిక పవర్ పేట శాసనసభ్యుల వారి క్యాంపు కార్యాలయం నందు10వ డివిజన్ నందు పనిచేయుచున్న 20 మంది మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి వస్త్రాలు బహూకరించారు.ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి , తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం,ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు,క్లస్టర్ ఇంచార్జ్ మారం హనుమంతరావు,డివిజన్ ఇంచార్జ్ బచ్చు మురళి ,వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం



బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: పేద మధ్యతరగతి ప్రజల వైద్యానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని జనసేన పార్టీ నాయకులు కరాటం సాయి,జీవీఎస్ నాయుడు అన్నారు. బుట్టాయిగూడెం లోని సిఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం కరాటం సాయి,జీవీఎస్ నాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య బారిన పడి చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని తెలియజేశారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పండు, తీగల గోపి, తెలుగుదేశం పార్టీ జైనవారిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు మెట్ట గంగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు తదితరులు ఉన్నారు.

# 50 క్వింటాళ్లు రేషన్ బియ్యం స్వాధీనం



**పోడూరు,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కవిటం శివారు నల్ల వెంకయ్య చెరువు ఏరియాలోని గ్రంధి కేశవరావు కిరాణా దుకాణంలో 35 క్వింటాళ్లు, గ్రంధి నరసింహమూర్తి దుకాణంలో 15 క్వింటాళ్లు మొత్తం 50 క్వింటాళ్లు(5 టన్నులు) పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ ఎస్ పి కె.నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జిల్లా విజిలెన్స్ డీఎస్పి ఎస్. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజిలెన్స్ ఎస్సై కె. సీతారాము బుధవారం సీజ్ చేశారు. రూ. 2 లక్షల విలువ గల బియ్యాన్ని సీజ్ చేశారు. వీరిద్దరిపై 6 ఎ, ,71 ఈసి యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్ఐ కె. సీతారాము తెలిపారు. మండల సివిల్ సప్లై డిటి నాగదేవి, వీఆర్వో కుమార్ పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో వంచన - యువతి మృతి



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్; ప్రేమ పేరుతో వంచించి నమ్మించి వశపరచుకొని సొమ్ము తీసుకొని కొట్టి గెంటి వేయడంతో గాయాల పాలైన ఆ యువతి ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన తాడేపల్లి గూడెంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే. కైకలూరు లోకముడి గరువుకు చెందిన తమ్మిరెడ్డి వసంత (22), తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన బందారు సురేష్ తో విజయవాడ ఓ ప్రైవేట్ యూనివర్సిటీ పరిచయం ఏర్పడింది. చదువు కోసం వెళ్లిన వారిద్దరూ ప్రేమ పేరుతో కలిశారు. చెడు వ్యసనాలకు లోనైన బందారు సురేష్, వసంత నుండి పలుమార్లు గా లక్ష రూపాయలు నగదు తీసుకొని, చదువు మధ్యలో ఆపేసి తాడేపల్లిగూడెం తిరిగి వచ్చేసాడు. ఆదివారం డబ్బు కోసం సురేష్ ఇంటికి వచ్చిన తమ్మిరెడ్డి వసంత పై సురేష్ కుటుంబ సభ్యులు దాడి చేశారు. తీవ్రంగా గాయమైన వసంత తాడేపల్లిగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న వసంత తండ్రి ఆసుపత్రికి వచ్చి విగత జీవిగా పడి ఉన్న కుమార్తె ఈ స్థితికి రావడానికి కారణం సురేష్ కుటుంబ సభ్యులేనని ఆరోపించారు. తన కూతురుకు మత్తు టాబ్లెట్లు ఇచ్చి చంపేశారని తనకు న్యాయం చేయాలని తండ్రి తమ్మిరెడ్డి సూర్య నారాయణ వాపోయారు.

# పంట కాలువలను అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**పెంటపాడు, మేజర్ న్యూస్;** పెంటపాడు మండలంలో పంట కాలువలు,మురుగు బోదెలను అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పెంటపాడు మండలం, కోరుమిల్లి గ్రామంలో బుధవారం మనకోసం మన ఎమ్మెల్యే కార్యక్రమంలో బసవతారకం ఉచిత క్యాన్సర్ చికిత్స శిబిరాన్ని సందర్శించారు. మీ భూమి మనభూమి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. పట్టాదారు పాసు బుక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పంట కాలువలు అభివృద్ధికి సహకరించాలని అన్నారు ఆక్రమణలను తొలగించి సాగునీరు అందించేందుకు, మురుగునీరు ప్రవహించేందుకు పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు.కోరుమిల్లి గ్రామంలో 14 సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో సిసి డ్రైను మంజూరు చేసామని పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మైక్రో ఫిల్టర్ మంజూరు చేస్తామన్నారు పొంత రోడ్డు నిర్మిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోరుమిల్లి సర్పంచ్ భాస్కరరావు, పుల్ల బాబి, ప్రసాద్, కిలపర్తి వెంకటరావు, బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మండల ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి, పెంటపాడు మండల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన



**నరసాపురం, మేజర్ న్యూస్:** తడి పొడి చెత్తలను వేరుగా ఇవ్వటం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చునని మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ ఓపెన్ థియేటర్లో శానిటరీ ఇన్స్పెక్టర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, శానిటరీ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ వర్కర్లు, డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి పొడి చెత్త లను కంపోస్ట్ తయారు చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు అంతా బాధ్యతా యుతంగా అమలు జరపాలని కమిషనర్ కోరారు.

## బంగారు నగలతో ఒంటరిగా బయటకు రావద్దు : ఎస్ఐ రమేష్



**నిడమర్రు,మేజర్న్యూస్:** ప్రస్తుతం బంగారం ధరలు పెరిగిన నేపథ్యంలో గ్రామాలలోని మహిళలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని నిడమర్రు ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. భారీ బంగారు నగలు ధరించి ఒంటరిగా ప్రయాణించ రాదన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉండే మహిళలు గేటులకు తాళాలు వేసి, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంట్లో బంగారం ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100/112కు కాల్ చెయ్యాలని ఎస్ఐ తెలిపారు.

## పేరిచర్ల క్రిష్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**ఉండి,మేజర్న్యూస్:** పేదల ఆకలి తీర్చేందుకు ముందుకొ స్తున్న దాతలు స్ఫూర్తి ప్రదాతలు అని తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు కరిమెరక నాగరాజు, కళ్లేపల్లి సతీష్ రాజు అన్నారు. ఉండిలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన అన్న క్యాంటీన్ ప్రాంగణంలో శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామ కృష్ణంరాజు బావవ రిది కునపరాజు రామకృష్ణ రాజు తల్లిదండ్రులు కునపురాజు వెంకట సత్యనారాయణ రాజు పద్మావతి దంపతుల మనవడు పేరిచర్ల క్రిష్ జన్మదిన సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో బుధవారం 400 మంది పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఎడవల్లి వెంకటేశ్వరరావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు కరిమెరక శ్రీనివాసరావు, పేరిచెర్ల బాలరాజు, నీటి సంఘం అధ్యక్షులు యర్ర సుబ్రమణ్యం, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కాగిత మహంకాళి,సురవరపు వెంకటాచార్యులు మాట్లాడుతూ అన్న క్యాంటీన్ ప్రారంభించే వరకు అన్నదానాన్ని కొనసాగించాలని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు ఆదేశాలతో దాతలు ముందు కొస్తున్నారని వివరించారు.వార్డ్ సభ్యులు తక్కెళ్ళ నరేష్,నల్ల వల్లి, కర్రీ శ్రీనివాస్, చెన్నంశెట్టి నాగరాజు, పాల కేశవ, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## డిప్యూటీ సీఎం పవన్ దెబ్బతో దిగొచ్చిన మందు ధరలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా మద్యం సిండికేట్ అధిక ధరలకు మద్యం అమ్మకాలు పై డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడంతో దిగివచ్చిన మందు ధరలు, ఎమ్మార్పీ ధరలకే మద్య విక్రయాలు సాగిస్తున్నారు.

# నాటు సారా వృత్తి ని వీడిన వారికి 'మార్పు' ద్వారా ఉపాధి




**- వారు మళ్ళీ సారా తయారీకి వెళ్లకుండా చర్యలు**
**- లబ్ధిదారులకు రుణాలు అందించిన కలెక్టర్, ఎమ్మెల్యేలు బడేటి,సొంగా రోషన్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో నాటుసారా తయారీ నుండి బయటకు వచ్చిన కుటుంబాలకు 'మార్పు' కార్యక్రమం ద్వారా నవోదయం-2కి 'మార్పు' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధితోజిల్లా యంత్రాంగం అందించిన గౌరవప్రదమైన జీవితంను సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం నవోదయం-2 లో 'మార్పు' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి కార్యక్రమాల అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా రూపొందించేందుకునాటుసారా తయారీదారులను ఆవృత్తి నుండి బయటకు తీసుకువచ్చి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించామన్నారు. "మార్పు" మొదటి దశలో 40కుటుంబాలకు 31.40 లక్షల రూపాయలు అందించామని,రెండవ విడతలో 26 కుటుంబాలకు 19 లక్షల రూపాయలు అందించి, కిరాణా, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం వంటి యూనిట్లు ఏర్పాటుచేయించి వారికి ఆర్థిక భద్రత కల్పించి, వారి కాళ్లపై వారు నిలబడే విధంగా పునరావాస చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు, చేయూతతో జిల్లాలో ఎక్కడా కూడా అక్రమ మద్యం, నాటు సారా తయారీదార్లు వాటి జోలికి వెళ్లకుండా గౌరప్రదమైన జీవితం సాగిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ ఉపాధి పొందిన కుటుంబాలతో తాము మళ్ళీ నాటుసారా తయారీ చేపట్టబోమని, ప్రభుత్వం అందించిన సహకారంతో గౌరవప్రదంగా జీవిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నాటుసారా తయారీ మానివేసి, ప్రత్యామ్నాయ ఉపాధి పొందేందుకు అంగీకరించిన 26 కుటుంబాలకు 19 లక్షల రూపాయలు రుణాలను జిల్లా కె. వెట్రిసెల్వి, ఏలూరు,చింతలపూడి ఎమ్మెల్యే లు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),సొంగా రోషన్ కుమార్ అందించారు. కార్యక్రమంలో ఎక్సయిజ్‌శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ బి.శ్రీలత,అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

# సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు పరిశీలించిన కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** నగర ప్రజలకు మంచినీటిని అందించే దెందులూరు సమీపంలో ఉన్న గోదావరి జలాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లీకేజీ శాశ్వత పరిష్కార పనులను శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ఆదేశాలతో బుధవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్ తో కలసి పరిశీలించిన నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు. వీరి వెంట ఎం.ఈ సురేంద్రబాబు,ఎలక్ట్రికల్ డి.ఈ నారాయణరావు,ఏఈలు సాయి,పవన్ తదితరులు ఉన్నారు.

# అనారోగ్య బాధితురాలికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** స్థానిక రాజుల కాలనీ నివాసి జంగుమల్లి తేజస్విని అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి సీఎం సహాయ నిధి 22 వేల రూపాయలు చెక్కును పట్టణ టిడిపి కార్యాలయంలో బుధవారం అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ నాయకులతో కలిసి అందజేశారు. ఈసందర్భంగా తేజస్విని మాట్లాడుతూ సీఎం,డిప్యూటీ సీఎం,ఎంపీ పుట్ట మహేష్ కుమార్,ఎమ్మెల్యే రోషన్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర రావు,జిల్లా అధికార ప్రతినిధి బొబ్బర రాజ్ పాల్,పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి,గెడ సుబ్రహ్మణ్యం, ఎన్.శ్రీను,తెలగరపు సాయి,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ హాస్టల్లో సమస్యలు తిష్ట.. తీరేదెట్ట ?




**- వసతి గృహంలో విద్యార్థుల అవస్థలు**
**- మాసిపోయి చిరిగిపోయిన బెడ్లు**
**- పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు !**

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** గిరిజన సంక్షేమ బాలుర కళాశాల హాస్టల్ లోని సమస్యలు తీష్ట వేశాయి. విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భోజనం చేయాలన్న చెట్టుకొకరు పుట్టుకొకరు కూర్చుని తినవలసిన పరిస్థితి ఏర్పడింది. బుట్టాయిగూడెం లోని గిరిజన సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థులు సమస్యలతో నెట్టుకొస్తున్నారు. గతంలో ఉన్న కళాశాల వసతిగృ హం అద్వాన్న స్థితికి చేరుకోవడంతో డిగ్రీ కళాశా లలో వసతి గృహాన్ని ఏర్పాటు చేశారు. వసతి గృహం ఇరుకుగా ఉండడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. కళాశాల వసతి గృహంలోని ఉంటున్న ఇంటర్,డిగ్రీ,ఐటిఐ విద్యా ర్థులకు సరైన సౌకర్యం లేక సమస్యలతో సతమతమ వుతున్నామని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. తినడానికి పడుకోవడానికి సరైన సౌకర్యాలు లేక కొట్టుమిట్టాడుతున్నారు. తినడానికి బెంచీలు లేక పడుకునే చోటే తింటున్నామని విద్యార్థులు చెబుతున్నారు. దీనికి తోడు మంచినీటి సౌకర్యం కూడా అంతంత మాత్రం గానే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు కింద పడుకోవడం పడుకునే బెడ్లు మాసిపోయి చిరిగిపోయి అధ్వానంగా తయారయ్యాయి. చాలా సంవత్సరాల నుండి బెడ్లు ఇవ్వడం లేదని తమకు ముందున్న సీనియర్ విద్యార్థులు చెప్పినట్లు తెలియజేశారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడంతో వాటి పైనే పడు కుంటున్నామని విద్యార్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి విద్యార్థులకు కొత్త బెడ్లు, మంచినీటి సదుపాయంఏర్పాటుచేయాలని విద్యార్థులు కోరుకుంటున్నారు.

### 'సూర్య'వార్తకు స్పందన

# రుద్రంకోట బీట్‌ను పరిశీలించిన ఫారెస్ట్ రేంజర్




**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** మండలంలోని రుద్రంకోట ఫారెస్ట్ బీట్ ను బుధవారం కుక్కునూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి కె.కృష్ణ కుమారి,సెక్షన్ ఆఫీసర్ పెరుమాళ్ళ,రుద్రంకోట బీట్ అధికారి ఆదిలక్ష్మి లతో కలసి పరిశీలించారు. ఓ రైతు ఇంటి ఆవరణలో నిల్వ ఉంచిన వెదురు ను గుర్తించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజర్వ్ ఫారెస్టులో కలప,వెదురు చెట్లు నరికి అక్రమ రవాణా చేపడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ కలప తరలించే వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. రాత్రి వేళలో సిబ్బందిని అప్రమత్తం చేసి గస్తీ కొనసాగిస్తున్నట్లు తెలియ జేశారు. సూర్య దిన పత్రికలో వెదురు రవాణాకు అడ్డా రుద్రంకోట ఫారెస్ట్ గుట్ట అనే శీర్షికన వెలువడిన కథనానికి స్పందించి వెదురు రవాణా పై నివేదికను రూపొందించి ఫారెస్ట్ ఉన్నత అధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు.

# 115 గ్రాముల బంగారం స్వాధీనం



**- రైళ్లలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఒకరి అరెస్ట్**

**భీమవరం,మేజర్ న్యూస్:** రైళ్లలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని భీమవరం రైల్వే గవర్నమెంట్ పోలీస్ (జీఆర్‌పీ) సిబ్బంది అరెస్ట్ చేశారు. విశాఖపట్నానికి చెందిన ఎందన బి. శంకర్ చెడు వ్యసనాలకు బానిసై రైల్వే ప్రయాణికుల వద్ద దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. రైల్వే ఎస్ఐ సుబ్రహ్మణ్యం వెల్లడించిన వివరాల ప్రకారం,2024లో కాకినాడ స్పెషల్ ట్రైన్‌లో ప్రయాణిస్తున్న ఓ మహిళా ప్రయాణికురాలు వద్ద బంగారు ఆభరణాలు చోరీ అయిన ఘటనపై బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలపై నిఘా పెంచి విచారణ కొనసాగించారు. దర్యాప్తులో శంకర్ పాత్ర బయటపడడంతో అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సేకరించిన ఆధారాల ఆధారంగా బుధవారం నిందితుడిని విశాఖపట్నం వద్దనున్న లంకెలపాలెం గ్రామంలో అతని నివాసం వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 15 లక్షల విలువైన 115 గ్రాముల బంగారం,ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ప్రయాణికులు నిర్లక్ష్యంగా ఉంచిన సామాన్లను గమనించి,రద్దీ సమయంలో అవకాశాన్ని ఉపయోగించుకుని దొంగతనాలకు పాల్పడటం ఇతని అలవాటుగా మారినట్లు పోలీసులు పేర్కొన్నారు. చెడు వ్యసనాల కారణంగా నేరాలకు పాల్పడుతున్నాడని విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. ఈ అరెస్టులో ఆర్‌పీఎఫ్ ,జీఆర్‌పీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించినట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం. ప్రయాణికులు తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.